REG. No. 757

శ్రీ

# అభినవసరస్వతి

యను నొక మాసపత్రిక

అష్టావధాని. జానపాటి పట్టాభిరామశాస్త్రిచే
ప్రచురింపఁబడుచున్నది.
గుంటూరుజిల్లా, పల్నాడుతాలూకా, జానపాడు.

సంపుటము 6 | 1914 అక్టోబరు. | సంచిక 10

విషయములు.

1 కృతివిమర్శము.
2 శివానందలహరి, తంగెడ రామకృష్ణకవి.
3 సూతసంహిత, కొప్పరాజు నరసింగయ్య.
4 శంతను రాజచరిత్ర, అన్నమరాజు రమణయ్య
5 స్వర్ణకార వ్యవహారము, పత్రికాధిపతి

VASU RAYA LIBRARY
NO.

చందానిర్ణయము సంవత్సరమునకు

ప్రధానపోషకులకు రు 25 0 0 సహాయులకు రు 5 0 0
పోషకులకు రు 10 0 0 చందాదారులకు 2 0 0

చంద్రికా ముద్రాక్షరశాల, గుంటూరు.

Printed at the Chandrika Press, Guntur
and Published at Janapadu, by the Editor Ashtavadhani
Janapati Pattabhirama Sastry.

బహుమానము. **ప్రకటన** బహుమానము.

# అందమైన వెండిగడియారము.

ఒకప్రసిద్ధిచెందిన కంపెనీవారివలన సందేహము లేక ఇవ్వబడును.

ఇండియా, బర్మా, సిలోన్ మొదలగు ప్రదేశములలో వేలకొలది జనులు రూ 1-2-0 పంపి పైజెప్పిన గడియారమును స్వల్పప్రయత్నములో పొందివున్నారు అదేవిధముగ మీరున్ను పొందుటకు యిదే సమయము. తప్పక నేడు మాయొక్క సిరాఅద్దక తానుగా సిరాయెత్తుగొని వ్రాయ 14 కారటు రోలుగోల్డు కలవేసిన పౌంటన్ పెన్నుకుగాను రూ 1-2-0 పంపి పైచెప్పిన గడియారమును పొందుటకు ప్రయత్నించుము. ఈగడియారములకు 5సంవత్సరములగ్యారంటియివ్వబడును

## ఎడ్వర్డు కెవెంటరన్ అండుకో మదరాసు.

---

## ఈనెలసొమ్ముచెల్లించిన చందాదారులు

1 గౌరిపెద్ది సదాశివయ్యగారు లైసెన్సుగుమాస్తా నకరికల్లు
2 ములుకుట్ల సుబ్రహ్మణ్యముగారు స్కూలుమాష్టరు భీమవరము
3 బెల్లంకొండ నరసింహారావుగారు పమిడిపాడు
4 బెల్లంకొండ [illegible]రావుగారు పమిడిపాడు
5 పత్నాల బుచ్చిరామయ్యగారు గుంటూరు
6 గొల్లపూడి లక్ష్మణశాస్త్రిగారుటవున్ హైస్కూలుఆంధ్రోపాధ్యాయులు బెజవాడ
7 సోమయాజుల నరసింహముగారు బెజవాడ
8 డి మోషే ఎ క్లాసుస్టూడెంటు పిడుగురాళ్ల
9 వుల్చి రామయ్యగారు చేరికలపూడి
10 వేలమూరి గోపాలకృష్ణయ్యగారు బెజవాడ
11 పుచ్చాసీతారామశర్మగారు పెదకొండూరు
12 భువనగిరి సోమయాజులుగారు డిస్ట్రిక్టుమున్సిఫ్ కోర్టుక్లార్కు నరసరావుపేట
13 సూరి వెంకటనరసింహముగారు ప్లీడరు బెజవాడ
14 సన్నిధానము విశ్వనాథశాస్త్రిగారు లైసెన్సుగుమాస్తా చొటపాపయపాలెము
15 పప్పు సీతాపతిగారు పిడుగురాళ్ల
16 చివుకుల శ్రీరామశర్మగారు నాగులుప్పలపాడు
17 ప్రభల వెంకటసుబ్బయ్యగారు స్పెషల్‌రివిన్యూయిన స్పెక్టరుగారు సిరిపురము
18 మద్దులపల్లి గురుబ్రహ్మముగారు తాలూకాక్లార్కు నరసారావుపేట
19 వేలమూరి ఆంజనేయశాస్త్రిగారు డిటో
20 అంబడిపూడి విశ్వనాథసిద్ధాంతిగారు నందిగామ
21 కొతా పుండరీకాక్షుడుగారు జిల్లాకోర్టుప్లీడరుగుమాస్తా గుంటూరు
22 బెల్లంకి సీతారామబ్రహ్మశాస్త్రిగారు గుంటూరు

# అభినవసరస్వతి

సంపుట 6. | జానపాడు ఆనంద సం॥ ఆశ్వయుజమాసము. | సంచిక 10

## కృతివిమర్శము.

---

ఉమాపతివిజయము—ఇయ్యది యేటుకూరుసీతారామయ్యగారిచేవ్రాయబడిన యొకనవల-సామాన్యముగాఁ దెనుఁగుబాసనర్థముచేసికొనుచుఁ జదువనేర్చిన సకలజనులకును దెలియఁదగిన సులభశైలిలో మృదుమధురవచనరచనగలిగి యలరారుచున్నయది చక్కనిదృష్టాంతములతోను మంచినీతులతోను యుక్తులతోను నింపి చదువనారంభించినతర్వాత సమగ్రముగఁజదివికాని విడువకుండునంతటిస్థితిలోని కీగ్రంథముం దెచ్చినకవి నవలాలేఖనసమర్థుఁడనుట నిర్వివాదాంశము-కాని యిందలివిషయముమాత్రము విచారణీయము-గ్రంథకర్త సంఘసంస్కర్తలై హిందూసంఘదోషములవెల్లడిపఱుపనే యిదివ్రాసిన ట్లభిప్రాయపడుచున్నవాఁడు-హైందవులు కేవలము నిర్దోషులేయై విధ్యుక్తకర్మానుష్ఠానపరతనే వర్తించుచుండిరని మేము చెప్పసాహసింపముకాని యీగ్రంథకర్త దోషములనిచెప్పినవిమాత్రము కొన్ని దోషములుకావని ఘంటాపథముగాఁ జెప్పఁగలము-వేదములపౌరుషేయములో పౌరుషేయములో జాతిభేదము విధిచోదితమో తద్భిన్నమో వేదశాస్త్రపరిశ్రమవేద్యముకాని యత్కించిదాంగ్లేయభాషాభ్యసనమునను సామాన్యజనమాత్రామోదక నవలారచనానుకాని త్రైలింగభాషాపాండిత్యసంపాదనమునను దెలియఁదగినదికాదు-పాశ్చాత్యవిద్యాలేశపఠనమాత్రముననే పాశ్చాత్యవేషభాషయందు బద్ధాదరులైన పండితంమన్యులు పెద్దయుపన్యాసములై సభలకెక్కి ప్రాచీనాచారముల స్వేచ్ఛానుసరణముగఁ దమ శుష్కతర్కములచే ఖండింపదొరకొనుటయు వేదవేదాంగాది వివిధవిద్యాప్రవీణులగు విద్వచ్ఛాండులు వివాదభీరువులై వినుకుతూహలముతో విచ్చేసిన విధేయులవోలనే తమవిద్యావ్యాపనముచేయుచుండుటయు సంఘసంస్కారము వింతగాప్రబలుటకు ముఖ్యహేతువులైనవి-గీర్వాణవాణీసైపుణిగల సర్వంసహాసుపర్వవర్యు లెంతవఱకభినవసరస్వతిప్రౌఢసరస్వతులుంబోలెఁ దామును దూషణభాక్కులుకావలసివచ్చుననియు నందందుఁ దమువిత్తసమార్జనవ్యాపారమునకు

విఘ్నము వాటిల్లుననియు నెవఁడేవాఁగునఁబడినమనకేమి, మనతరణోపాయమునమను చూచుకొందమనియుఁదలంచుచు సంధ్యాసమయసముజ్జృంభమాణచంద్రశేఖరజటాజూటనిస్స్రుత స్వర్గధునీనిష్కల్మషవారిఝరీసంకాశ సర్వవేదశాస్త్రమయ స్వకీయవాగ్ఝరిచే సభాస్థలముల సముపన్యసింప మొదలిడిరో యెంతవఱకు దూరాపాస్తదుర్మతధ్వాంతములగు తమ సారవదుపన్యాసభానుబింబములచే సత్యేతరమేఘావరణరహిత సద్వార్తాపత్రికాభ్రవీధిని సమలంకరింపఁజేయరో యంతవఱకు లోకోపకృతికిఁబాటుపడుచుంటిమని తలంచుచున్న లోకోపకృతిహేతుభూతులగు సంస్కర్తృబ్రువుల వాగాడంబరములు జనులఁ గలవరపెట్టకమానవు. బహిర్ముఖభాషాపాండిత్యము బహుప్రయాససాధ్యమైనను షడంగవేత్తలును బధవాక్యప్రమాణపారావారపారీణులును మహామహోపాధ్యాయులును నగు శ్రీమాన్ విక్కిరాల రాఘవాచార్యులుగారిచే విలిఖితమై చెన్నపురి వసురత్నాకరముద్రాక్షరశాలలో విజయవత్సరశ్రావణపూర్ణిమయందే ముద్రిపితమై విజయముగాంచుచు 57 పుటల యొక సంస్కృతగ్రంథము వేదప్రామాణ్యమను పేరవిలసిల్లుచున్నయదికావున యనిందెప్పించి సంస్కృతభాషావిదులసాహాయ్యమున సర్వ మవగాహనచేసికొని యేతద్గ్రంథకర్తృప్రముఖసంస్కర్తృస్తుతిపాఠకులు వేదముల యపౌరుషేయతం గ్రహియింతురుగాక.

సాత్రాజితీయము—ఇది బుద్ధిమతీవిలాస సత్యహరిశ్చంద్రీయాది గ్రంథకర్తలగు బలిజేపల్లి లక్ష్మీకాంతకవిగారిచే రచింపఁబడిన యొక నాటకము. ప్రౌఢమును రసవత్తరమును ననుట కించుకంతయు సంశయములేదు. ఇదియేయేసమయముల ఏయేపాత్రములకేయేరసము లుచితములో యవియన్నియుం గనిపెట్టి చక్కని మృదుమధురశైలిలో వ్రాయఁబడియున్నయది కావునఁబ్రదర్శనమున కత్యంతయోగ్యమై కన్పట్టెడి. దీనివెలరు 0-14-0 వలయువారు "చంద్రికాప్రెస్, గుంటూరు" అని వ్రాయవలెను.

బాలనీతి—సికింద్రాబాదు మహబూబుకాలేజిలో నాంధ్రోపాధ్యాయులగు చివుకుల అప్పయ్యశాస్త్రి గారిచే వ్రాయఁబడినది మృదుపదభూయిష్ఠమై చక్కని సులభశైలిలో బహుకథాదృష్టాంతపూర్వకముగ వ్రాయఁబడిన యీనీతిబోధకగ్రంథము బాలురకేకాక పెద్దలకుఁగూడఁ బఠనీయమును నీతిదాయకమును ననుటకు సంశయములేదు విద్యార్థులకు వచనరచనానుకూలమై యత్యంతనీతిప్రదమైన యిట్టిగ్రంథము లిదివఱకింగ్లీషుభాషలోఁగలవుకాని తెలుఁగుబాసను గడుఁదఱచు. దీనిని స్కూళ్ళలో నాంధ్రవచనరచనాసాహాయ్యార్థమై పఠనగ్రంథముగఁ దీనికొనిన లోకోపకారముగ నుండవ

చ్చును. ఇదియే ప్రథమప్రయత్నమగుటనో యేమొ శబ్దసుష్ఠుతయందును మఱికొన్ని సందర్భములయందును యత్కించిత్ స్ఖాలిత్యములున్నను మొత్తమున కీగ్రంథ మత్యంతాదరణీయమనుట నిర్వివాదము. వెల 0-8-0 వలయువారు సికింద్రాబాదున గ్రంథకర్త పేర వ్రాసికొనవలయును.

స్త్రీవిద్యావిమర్శ.— ఇది స్త్రీల కత్యంతవిద్య యనవసరమని బోధించుచున్న యొక చిన్నగ్రంథము. అనసూయాప్రముఖభామినులు వేదాదులం గూడఁ బఠించిరి కావున స్త్రీలు సర్వశాస్త్రములం జదువను సర్వస్వాతంత్ర్యముఁ వహింపను నర్హలని వాదించెడి నవనాగరికుల యుక్తులు సప్రమాణముగా ఖండింపఁబడియున్నవి. "విద్యావిహీనః పశుః" అను నార్యోక్తిలోని పుంలింగనిర్దేశమే యీయర్థమును ధ్రువపఱచుచున్నదని దీనఁ గడుఁజక్కగా సమర్థింపఁబడియున్నది. "పితా రక్షతి కౌమారే" ఇత్యాది శ్లోకోదాహరణపూర్వకముగ స్త్రీస్వాతంత్ర్య మిందు ఖండితమైయున్నయది. దీనివెల 0-1-0 వలయువారు గ్రంథకర్తయగు కే. వి. శేషాద్రిశర్మగారిపేరఁ గడపకు వ్రాసికొనవలెను.

## గురుస్మృతి.

శా॥ శ్రీమన్నిర్మలబుద్ధిశాలియు విపశ్చిత్సంచయాగ్రేసరుం
డామూలాగ్రకలాబ్ధి రామడుగు వెంకయ్యాభిధానుండు నీ
భూమిం బాసి దివంబుఁ జేరనరిగెం బుణ్యంపుఁగృష్ణామహిన్
సామాన్యుండె కళాపురంధ్రి నుదుటన్ సంధించి భూతింగటా॥ 1

చ॥ అకటకటా! పురాతనకథార్ణవముల్ తెగవాఁగు టుత్తదో
సుకొ, కలికాలమందున బుధోత్తములుండరు, జ్ఞానహీనుల్
వెకలులు వృద్ధిగాంతురని వెంకయశాస్త్రి నుదాహరించె న
వ్యైకళసరోజసంభవుఁడు వెత్తిపురాణభయంకరోక్తికిన్॥ 2

చ॥ వెలవకుమో బృహస్పతి! వివేకితనిన్నెదిరింపఁడాతఁడో
సురవర! నీసుధర్మ పరిశుద్ధతఁగాంచెడివేళవచ్చెనో
సరసిజసూతి! నీవు భువి జ్ఞానవిహీనుఁడవంచుఁ దేలె నీ
ధర మ్మృతిసృష్టిఁజేసి బుధదారుణమారణ మాచరించుటన్॥ 3

ఉ॥ ఎందఱునిన్నుఁ బొందరు మహీస్థలి, నిగ్గునిషాట్టనింపరిం
కెందఱు నీమహాత్మ్మనటు లీగతి నిన్నభిమానదృష్టిచే

బొందిరటమ్మ? నీదయనపూర్వకృతాఘకదంబకంబె నిన్
బొందెనుగాక, యీఘనుఁడుపోయిననుంటి వెటో కలాసతీ!॥ 4

సీ॥ అకట సంస్కారవిద్యాపాటవమ్ముచే నలరుపండితుఁ డొకండైనలేక
పండితుఁడున్నచో వానికావిద్యకుం దగినంత మంచిజ్ఞానమ్ములేక
జ్ఞానమ్ముగల్గ నవ్వానికెన్నడు కళాదానతాత్పర్య మింతయును లేక
గురుతాప్రవర్తన గరిమగల్గిన నట్లు చదువుచెప్పఁగఁ దగుశక్తిలేక

గీ॥ ఇన్నిగల్గినమహితాత్ముఁ డెవ్వఁడనుచు। నవనివెతకించి వెతకించి యనఘమూర్తిఁ
వెంకయాఖ్యుఁ జేకొనిపోతివే? మొగంపు। వాసిదీరఁగ దేవేంద్ర! పాపివగుచు॥ 5

మ॥ మును మద్దేశికుతమ్ముఁ జంపినపుడే మోమంతవాయంగఁబె
ట్టిన చీవాట్లవి యప్పుడేమఱచియుంటే యీగతిన్ సిగ్గుమా
లినజన్మమిమ్మదియెందుకెత్తితివి? దుర్లీలాకుఠారస్వరూ
పుని మద్దేశికుఁగూడఁ జంపితిమృతీ! పుణ్యౌఘదూరాకృతీ!॥ 6

ఉ॥ అంబ! గతించెమద్గురుఁడు నస్మదదృష్టమిట్టులుండె, దుః
ఖంబది యెంతదోలినను గాల్గదలింపకయుండె, నీదుభా
వంబు కృపాకరంబయినఁ బాయక యయ్యనఘుండె నూఱుజ
న్మంబులకైన నన్విడక నాగురుఁడై యలరారఁ జేయుమా॥ 7

తెలికెపల్లి రామచంద్రయ్య.

శ్లో॥ సదుపచారవిధిష్వనుబోధితాం సవినయాం సుహృదం సముపా
శ్రితాం। మమసముద్ధర బుద్ధిమిమాం ప్రభో!వరగుణేన నవోఢవధూ
మివ॥

తే॥ యుష్మదుపచారముల శిక్ష నొంది సవిన
యగుచు సద్హృదయంబును నాశ్రయించి
యుండినటువంటి నాబుద్ధి కొనఁగి సుగుణ
ముద్ధరింపు నవోఢను బ్లో మహేశ! ॥

శ్లో॥ నిత్యం యోగిమనస్సరోజదళసంచారక్షమ స్త్వత్క్రమః
శంభో! తేన కథం కఠోరయమరాడ్వక్షఃకవాటక్షతిః
అత్యంతం మృదులం త్వదంఘ్రియుగళం హా మే మన శ్చింతయ
త్యేత ల్లోచనగోచరంకురువిభో!హా స్తేన సంవాహయే ॥

చ॥ నిరతము మౌనిచిత్తవరనీరజమందు భవత్పదక్రమం
బరయఁ గృతాంతువక్షము మహాకఠినం బెటుతన్నఁగల్గెనో
హర!భవదంఘ్రిపల్లవము నాస్థభజించెడి మన్మనంబు,త
త్స్ఫురణము నేత్రగోచరముసల్పిన నొత్తెదఁ జేర్చి యూరుపైన్॥

శ్లో॥ ఏష్య త్యేషజనిం మనోస్యకఠినం తస్మిన్నటానీతి మ
ద్రాక్షాయై గిరిసీమ్ని కోమలపదన్యాసః పురాభ్యాసితః
నోచే ద్దివ్యగృహాంతరేషు సుమన స్తల్పేషు వేద్యాదిషు
ప్రాయత్సత్సు శిలాతలేషునటనం శంభో!కిమర్థంతవ ॥

మ॥ "జననంబందునువీఁడు,వీనిహృది యశ్మప్రాయ మందేఁ జరిం
తు"నటంచున్ నను రక్షసేయఁ గిరియందుం ద్వత్పదన్యాస మ
ల్లన నభ్యాసముచేసియుంటివి,అటుల్గాకున్నఁ బూపాన్పులున్
ఘనవేదీస్థలదివ్యసద్మములు నుండన్ ఱాల నర్తింతువే ॥

శ్లో॥ కంచిత్కాల ముమామహేశ! భవతఃపాదారవిందార్చనైః
కంచి ద్ధ్యానసమాధిభిశ్చ నతిభిః కంచి త్కథాకర్ణనైః

కంచి త్కంచిదవేక్షణైశ్చ నుతిభిఃకంచి ద్దశామీదృశీం
యఃప్రాప్నోతిముదా త్వదర్పితమనా జీవన్ సముక్తఃఖలు ॥
ఉ॥ త్వన్నుతిఁగొంతకాలము భవత్పదపూజలఁ గొంతకాలముం
సన్నుతిఁగొంతకాలమును సత్కథలన్ మఱికొంతకాల మీ
తెన్నున యుష్మదర్పితమతి న్మదమందెడిమానవుండు వి
ద్వన్నుతిగాంచి ముక్తుఁడగుఁ దా సశరీరముగన్ మహీస్థలిన్ ॥ 81
శ్లో॥ బాణత్వం వృషభత్వ మర్ధవపుషా భార్యాత్వ మార్యాపతే!
ఘోణిత్వం సఖితా మృదంగవహతా చేత్యాదిరూపందధౌ
త్వత్పాదే నయనార్పణంచకృతవాన్ త్వద్దేహభాగోహరిః
పూజ్యాత్పూజ్యతర స్సఏవ నహిచే త్కోవా తదన్యోధికః ॥
మ॥ శరభావంబు వృషత్వమర్ధతనుచే జాయస్వరూపంబు సూ
కరభావంబు సఖిత్వమున్ వరమృదంగధ్వానకృత్త్వంబునున్
ధరియించెన్ నయనారవిందమునిచెం ద్వత్పాదమూలంబునన్
హరి యుష్మత్తనుభాగి,పూజ్యుఁ డతఁడేయా నెల్లరం జూడగన్ ॥
శ్లో॥జననమృతియుతానాం సేవయా దేవతానాం
నభవతిసుఖలేశ స్సంశయోనాస్తి తత్ర
అజని మమృతరూపం సాంబ మీశం భజంతే
యఇహపరమసౌఖ్యం తేహిధన్యా లభంతే ।
చ॥ జనిమరణంబులందుదివి షత్తులఁగూరిచిచేయుపూజచే
తను లవమాత్రమేని సుకృతం బొడఁగూడదుగాన నెవ్వఁడై
నను జననాంతశూన్యుఁడగు నందితురంగునిసేవసేయ నిం
పెనయ సుఖాలవాలమయి యెంతయు ధన్యతగాంచు నిబ్భువిన్ ॥
శ్లో॥ శివ! తవపరిచర్యాసన్నిధానాయగౌర్యా
భవ! మమగుణధుర్యాం బుద్ధికన్యాం ప్రదాస్యే
సకలభువనబంధో! సచ్చిదానందసింధో!
సదయ! హృదయగేహే సర్వదా సంవసత్వం॥

చ॥ శివ! భవదంతికంబునను సేవయొనర్చుచుఁ జాలభక్తిచే
శివకనుకూలగన్ మెలఁగ శీఘ్రము సద్గుణధుర్యయైన మ
త్సవినయబుద్ధికన్యకను సమ్మదమొప్పగనిచ్చువాఁడ నీ
యువతులఁగూడి యెల్లప్పుడునుండుము మద్ధృదగారసీమలోన్॥ 84

శ్లో॥ జలధిమథనదక్షో నైవపాతాళభేదీ
నచవనమృగయాయాం నైవలుబ్ధఃప్రవీణః
అశనకుసుమభూషావస్త్రముఖ్యాం సపర్యాం
కథయకథమహం తే కల్పయానీందుమౌళే!॥

శా॥ బాలేన్ వార్ధిమథింపఁజాల, మృగయాపాండిత్యమున్ లేదు, పా
తాళప్రాంతము కేగశక్తుఁడనుగాన్, తథ్యంబుగా నెట్లు లే
హాళింగూర్తును ప్రాశనాంబరమణీహారంబులిప్పట్లనో
బాలక్ష్మాధిపమౌళి! చెప్పఁగదవే బాగౌనుపాయంబిటన్ ॥ 85

శ్లో॥ పూజాద్రవ్యసమృద్ధయోవిరచితాః పూజాంకథంకుర్మహే
పక్షిత్వం నచవాకిటిత్వమపి నప్రాప్తంమయాదుర్లభం
జనేమస్తకమంఘ్రిపల్లవ ముమాజానే!న తేహంవిభో!
నజ్ఞాతంహి పితామహేన హరిణా తత్త్వేన తద్రూపిణా ॥

మ॥ నినుఁబూజింప సమస్తవస్తుచయమున్ నేఁగూర్చుకొంటిన్ భవ
ద్ఘనమూర్ధాంఘ్రులనెట్లుకాంచఁగల?చక్రాంగాకృతిన్ సూకరే
ట్తనువుందాల్చిన బ్రహ్మకేశవులు పంతంబూని యభ్రంబు మే
దిని సాంతంబునుజొచ్చి కానరుకదా దేవాదిదేవా!శివా! ॥ 86

శ్లో॥ అశనం గరళం ఫణీ కలాపో వసనం చర్మచ వాహనం మహోక్షః
మమదాస్యసికిం కిమస్తిశంభో!తవపాదాంబుజభక్తిమేవ దేహి ॥

మ॥ హర!నిన్ వేడిన నేమియీఁదలఁతో యాహా!నీవుభక్షించుట
ల్గరళం బంబర ముత్తకృత్తి సదలంకారంబు కాకోదరాల్
తురగం బుక్షము వీనినొల్లఁజుమినే దుఃఖాబ్ధికిం బోతమై
ధరఁ బ్రఖ్యాతినిగాంచు నీదు పదపద్మద్వంద్వభక్తిన్ వినా ॥ 87

శ్లో॥ యదా కృతాంభోనిధిసేతుబంధనః కరస్థలాధఃకృతపర్వతాధిపః
భవాని తే లంఘితపద్మసంభవ స్తదాశివార్చా స్తవభావనక్షమః॥

మ॥ వనధింగట్టినరామురూపమును గీర్వాణాగ్ర్యునాకారముఁ
ఘనవింధ్యారి యగస్త్యు తేజమును నే గాంచంగ సద్భాగ్యమొం
దినఁ బూజానుతిభావనల్లని రహిం దీపించు టేకాక మే
దిని న న్నందఱుఁగొప్పఁజేసెదరు ధాత్రీభృత్సుతావల్లభా!॥ 88

శ్లో॥ నతిభిర్నుతిభి స్త్వమీశ! పూజావిధిభి ర్ధ్యానసమాధిభిర్న తుష్టః
ధనుషా ముసలేన చాశ్మభిర్వా వద తే ప్రీతికరం తథా కరోమి॥

క॥ నతినుతిపూజాధ్యాన|స్థితులంగావింపఁ దృప్తిఁజెందవునీవు
ద్ధతముసలశిలాధనువుల|నతితృప్తిఁజెందెదేని యటులొనర్తున్ ॥89

శ్లో॥ వచసా చరితంవదామి శంభో రహముద్యోగవిధాసు తేఽప్రసక్తః
మనసాకృతి మీశ్వరస్య సేవే శిరసా చైవ సదాశివం నమామి॥

క॥ భవదుద్యోగపువిధులన్
శివ! యెఱుఁగమి శిరమువంచి చేయుచుఁ బ్రణతుల్
భవదాకృతిమనమునఁగని
తవిలిపఠించెదనునోటఁ ద్వచ్చరితంబున్॥ 90

శ్లో॥ ఆదావిద్యా హృద్గతా నిర్గతాసీ ద్విద్యా హృద్యా హృద్గతా త్వ[త్ప్రసాదాత్
సేవే నిత్యం శ్రీకరం త్వత్పదాబ్జం భావే ముక్తేర్భాజనం రాజ[మౌళే॥

ఉ॥ శంకర! నీయనుగ్రహము సాంద్రముగా ననుఁజెందినందుచే
సంకటపెట్టుచున్ మది ననాదిగనుండువిద్య నష్టమై
యంకురమందెవిద్య,యిఁక నాత్మభజించెద ముక్తిహేతువున్
బంకవిభంజకంబునగు త్వత్పదతామరసంబు భక్తిమై॥ 91

సీ॥ ఏదేవుఁజూడఁగా వేదాళిఁబరియింతు
రధికులై బ్రాహ్మణులధికభక్తి
ఏదేవవరుఁగూర్చి యెంతయుయజ్ఞముల్
శ్రద్ధఁ జేతురు విప్రజనులు మునులు
నేదేవుఁజూతురు హృదయాబ్జపీఠిక
యోగమార్గంబున యోగిజనులు
నేదేవుకరుణచే నిందిరాధీశుండు
విశ్వంబుపాలించు విభుతగాంచు

గీ॥ నెవఁడుపుట్టించె ధాతనయ్యీశ్వరేశు
సర్వవిజ్ఞాను సాంబుని సర్వఫలదు
భవవినాశకు శివుఁ గాంచి భక్తి సురలు
సన్నుతించిరి గద్గదస్వరముతోడ ॥ 91

తే॥ అంత దివిజులఁజూచి కాలాంతకుండు
"తుష్టినొందితి మీమహాస్తుతులవలన,,
ననుచుమరలంగఁ జూచి యవ్వనజనాభ
ముఖ్యదివిజులకనియె సమ్మోదఫణితి 92

సీ॥ "పరతత్త్వమననేన, పరికింప నాయందు
సృష్టియు స్థితియునుఁ జెలఁగి లయము
గను విశ్వ మింతకుఁగారణంబగునాకు
నధికుండు సముఁడుదా నరయ లేఁడు
మత్స్వరూపజ్ఞాన మది ముక్తియననొప్పు
నట్టివిజ్ఞాన మత్యధికనిష్ఠ
మోక్షైకదేశాంతమున వీతకర్ముఁడై
యజ్ఞాదిక్రియలు బ్రహ్మార్పణముగ

సలిపి గతపాపుఁడై శివజ్ఞానియైన
సద్గురుని జేరి వేదాంతశాస్త్రసమితి
శ్రవణ మొనరింపఁబోడఁటుఁ దత్క్షణమునందు
నన్నుఁగనువాఁడె సర్వజ్ఞుఁ డెన్నికొనఁగ॥ 93

తే॥ ఇట్టివేదాంతవిజ్ఞాన మెల్లమీకుఁ
జెప్పితిని నేను సురలార చెప్పవలయుఁ
బాశుపతదీక్ష నొనరించు బ్రాహ్మణులకు
ననెడి వేదానుశాసనం బమరఁగలదు॥ 94

కం॥ అని పరమార్థరహస్యము। వనజేక్షణముఖ్యదేవవర్గంబునకున్
వినుపించి రుద్రుఁడీశుఁడు। తనలోఁ దానఁ దనిలిచెఁ దన్మయుఁడగుచున్॥

తే॥ అంత సురలు మునులును దేవాదిదేవు
వైభవముగాంచి యానందవార్ధిఁ దేలి
శివు జగద్ధేతువుఁ గఁ గాంచి చిత్తములను
నమ్మి రామ్నాయములె ప్రమాణములుగఁగ 96

సీ॥ సంయమీశ్వరులార! సర్వజ్ఞుఁ బరమేశు
సర్వకారణు శివు సర్వమయుని
విశ్వకారణుఁగాఁగ విశ్వసించి భజింపుఁ
డటమీఁద మీకు సోమార్ధమౌళి
సాంబుండు విష్ణ్వాదిసర్వామరులుగొల్వ
సాన్నిధ్య మొనరించు, సత్యమిదియు
నని సూతుఁ డుపదేశ మొనరింపవిని నైమి
శారణ్యవాసులౌ సన్మునీంద్రు

గీ॥ లమ్మహాదేవుమాహాత్మ్య మమలపాశు
పతమహాదీక్ష దెల్పినపరమగురుని
సూతుఁ బ్రణమిల్లి పూజించి జాతభక్తి
వినుతిఁ జేసిరి విజ్ఞానఘనతగోరి॥ 97

నందీశ్వరవిష్ణుసంవాదంబున నీశ్వరాధిక్యకథనము

వ॥ అంత సర్వార్థసాగరుండైన సూతునింజూచి నైమిశీయులిట్లనిరి, "దేవా! నీప్రసాదంబునఁ బరమేశ్వరుండైనశివుండే పరబ్రహ్మంబనియు ను జగత్కారణంబనియునుదెలియంబడియె. నింక సురాసురయక్షకిన్నరగంధర్వసిద్ధసాధ్యమునీంద్రులచేత నితరజంతుసంతానంబులచేత భుక్తిముక్త్యర్థంబు సకలాభీష్టార్థంబు నుపాసింపంబడుదైవం బెవ్వఁడట్టివాని నానతీవలయు" ననిన వారలంగనుంగొని విజ్ఞానసమేతుండైన సూతుం డిట్లనియె.

తే॥ "పరమమునులార! కడుమహాప్రాజ్ఞులగుట
నడిగితిరివిశాలప్రశ్న మఖిలలోక
హితము" దీనివచింతునే శ్రుతిహితముగ
వినుఁడుమీరుసుశ్రద్ధచే మనసునిలిపి॥ 99

ఉ॥ మున్నుజగద్వరుండు హరిమోహితుఁడై శివమాయచేత నే
నెన్నఁగలోకకర్తను, మదీహితమీజగ మేన యీశుఁడుఁ
బన్నగ నాదుశక్తి గుణబంధురయౌచు జరాచరంబులఁ
గ్రన్ననఁజేయు, న న్నధికుఁగా నఖిలంబు భజించు నెంతయుఁ 100

వ॥ అనుచుఁ బరబ్రహ్మంబగుశివు నెఱుంగక

తే॥ ఇట్లహంమానయుక్తుఁడై యుండి రేశుఁ
డాత్మభూతు మహాదేవు నంబికేశు
ఘనచిదాకాశమూర్తిని గానలేక
యాజ్ఞయొనరించెఁ దానె బ్రహ్మములకును॥ 101

కం॥ సర్వాభానకుఁడభవుఁడు।సర్వజ్ఞుని విష్ణుదేవు శాంతగుణంబుల్
సర్వముహరియించి మహా। ఖర్వస్థితి మోహజాలకలితుని జేసెఁ॥

తే॥ అంత హరిముఖ్యులగుచుబ్రహ్మాదిపశువు
లభవుమాయావశమున మోహమ్మునంది

వివశులై రింక నెవ్వఁ డవ్విభునిమాయ
మదిజయింపంగ నేర్చు నోమౌనులార ॥ 103

కం॥ ఆసమయంబున నంది మహాసర్వజ్ఞుండు శాంభవాకృతి కరుణన్
దా సుజ్ఞానఖని పంకజాసనహరిముఖులఁజూచి యతిమధురోక్తిన్

వ॥ శివునిపరమభావం బుపదేశించి యందు విశేషించి విష్ణుదేవునిం
జూచి యిట్లనియె. 105

ఉ॥ సర్వజగద్వరేణ్యా! హరి! శంకరుఁ డప్పరమేశుఁ డింతకున్
సర్వగుఁడైనసాక్షి ఘనసత్యచిదాత్మకసర్వభాసకా
ఖర్వసుఖాత్ముఁ డీప్రకృతి కల్పితజీవుల కాత్మభూతుఁ డా
శర్వుప్రసాద లేశకణసల్లవలేశలవానుకూలతన్ ॥ 106

తే॥ కలిగెవిష్ణుత్వమదినీకుఁ గమలనయన !
అన్యహేతువులేదు నీ వరసిచూడు
మన్యులపదంబులును దద్దయాగతంబు
లతనికన్యంబుగా జగం బడుగుటలేదు॥ 107

సీ॥ ధాత విధాతయా ధన్యుఁడు విశ్వైక
వస్తుసంతతికెల్ల వనజనాభ !
అగ్నిసంగంబైన యాయసంబేరీతి
మిగులభాసిల్లు నిజగము లట్లు
యమ్మహాత్ముని తేజ మాధారముగఁ జేసి
భాసిల్లుచుండు నా బ్రహ్మమయుని
యానందవేళ లవాంశంబుగైకొని
యఖిలభూతంబు లత్యంతమైన
సంతతానంద మొందు నాసర్వగురుని
యాజ్ఞ జన్మనాశస్థితు లందుజగము
లిట్లు నినునీ వెఱుంగవ యింతతడవు
మోహ మొంది యహంకారమూర్తివగుచు॥ 108

తే॥ జగము మోహింపఁ జేసితి జలజనయన !
ఇంక మోహంబు విడిచి మహేశు నభవు
స్వాత్మభూతుని భావింపు స్వాత్మయందుఁ
గానవచ్చును బరశివాకాశ మనఘ ॥ 109

కం॥ హరి! విను శివునకుఁ దనకును
బరమాణుసమాన భేదభావము గలుగన్
బరమేశ్వరాధికారము
పరఁగఁగ "నాయది" యనంగ బహుపాపము గున్ ॥ 11)

కం॥ అని నంది శంకరప్రియుఁ
డనఘుఁడు రథమెక్కి తారకాద్రికి నరిగెన్
మునివర్యులార ! యంతట
వనజేక్షణముఖ్యదేవవర్గము భక్తిన్ ॥ 111

తే॥ శర్వు రుద్రు మహర్షిని సర్వసాక్షి
ఘనుని బురుషుని గృష్ణుఁ బింగళుని శివుని
బూజఁ జేసిరి యట సర్వభూతములును
బొసఁగ లక్ష్మ్యాదిశక్తులు పూన్చి రభవు॥ 112

ఉ॥ అంతట వారిముందట మహావృషభేంద్రము నెక్కి భక్తసు
స్వాంతవిహారి శంకరుఁడు చంద్రకళాధరుఁ డద్రికన్యకా
కాంతుఁడు దోఁచె నవ్విభునిగాంచి విరించిముకుందులాదిగా
నెంతయు మ్రొక్కి రప్పు డమరేశులు దండనిపాతితాంగులై ॥ 103

తే॥ ఇట్లు సాక్షాత్కరించిన యీశుఁ జూచి
శిరముపై నంజలిపుటముఁ జేర్చి భక్తిఁ
బూని తన్నిశ్చలేంద్రియమానసముల
స్తుతులొనర్చిరి వేదాంతహితమృదూక్తి॥ 104

కం॥ భక్తియుముక్తియునొసఁగుచు। భక్తులరక్షించునట్టిపరమేశుఁ బరా
శక్తిప్రియుఁ బశుపతి సం। రక్తినిగనుగొనుచు దివిజరాజినుతించెన్॥

తే॥ "దేవదేవ! వేదాంతవిద్ద్విజవరేణ్య
పూజ్య! భవభీతిమర్దన! భుక్తిముక్తి
ఫలద! విశ్వసృష్టిస్థితిప్రళయకరణ!
నీలకంఠ! కృపాకర! శూలపాణి! 106

తే॥ విశ్వపతి! కృత్తివాసక! విశ్వయోని
శిష్టజనలాలనవాయుఖరాజసూర్య
స్వాత్మముఖ్యాష్టరూపక! శర్వ! నీకు
నతులొనర్తుము మున్ముఁగ నుతుకమునను॥ 107

వ॥ మఱియు సత్యరూపుండును సత్యరూపియు బోధరూపుండును బోధ
రూపియు సుఖరూపుండును సుఖరూపియుఁ బూర్ణరూపకుండును
బూర్ణరూపియు బ్రహ్మరూపకుండును బ్రహ్మరూపియు జీవరూప
కుండును జీవరూపియు నవ్యక్తరూపకుండును నవ్యక్తరూపియు
శబ్దరూపకుండును శబ్దరూపియు స్పర్శరూపకుండును స్పర్శరూపి
యు రూపరూపకుండును రూపరూపియు రసరూపకుండును రసరూ
పియు గంధరూపకుండును గంధరూపియు దేహరూపకుండును దే
హరూపియుఁ బ్రాణరూపకుండును బ్రాణరూపియు శ్రోత్రరూప
కుండును శ్రోత్రరూపియుఁ ద్వక్స్వరూపకుండును ద్వక్స్వరూపియు
దృష్టిరూపకుండును దృష్టిరూపియు జిహ్వారూపకుండును జిహ్వారూ
పియు ఘ్రాణరూపకుండును ఘ్రాణరూపియు వాక్స్వరూపకుండును
వాక్స్వరూపియుఁ బాణిస్వరూపకుండును బాణిస్వరూపియుఁ బాద
స్వరూపకుండును బాదస్వరూపియు లింగస్వరూపకుండును లింగ
స్వరూపియుఁ బాయుస్వరూపకుండును బాయుస్వరూపియుఁ జిత్త
రూపకుండును జిత్తరూపియు మాతృస్వరూపకుండును మాతృస్వ
రూపియు మానరూపకుండును మానరూపియు మేయరూపకుండు

ను మేయరూపియు మతిరూపకుండును మతిరూపియు సర్వరూప
కుండును సర్వరూపియు నగు పరమాత్ముండ వీవయై బ్రహ్మవిష్ణు
శివాత్మకుండవై మహాదేవుండవై భక్తచిత్తాంబుజాసీనుండవై ద
యాసముద్రుండవై పరబ్రహ్మంబవైన నీ కనేకకోటిసాహస్రనమ
స్కారంబులాచరించెదము, నన్ను రక్షింపు రక్షింపు” మని బ్రహ్మ
దిసురలు స్తోత్రంబులు చేసి దండవత్ప్రణామంబులాచరించి యప్పర
మేశ్వరునందు భక్తిపారంగతులై యున్న నంత దేవదేవుండును నం
బికాపతియు నగు పరమేశ్వరుండు వారలకు స్వకీయభావంబు స
మ్యగ్దర్శనంబుగావించి యానందతాండవం బాచరించి బ్రహ్మవిష్ణ్వా
దులతోడంగూడి చిదంబరాగ్రహారంబునగావున సదాశివుండు చి
దంబరంబు ప్రవేశించె నందు స్వసంకల్పకల్పితవిగ్రహుండయి శివుండు
నిరంతరంబు సంతతానందనృత్యంబు సేయుచుండును గావున సర్వసుపర్వులు
నయ్యఖిలేశుని భుక్తిముక్తిప్రదంబగు నాట్యంబు విలోకించుటకై త
న్మహాచిదంబరం బాశ్రయించియుందురు, మీరును మహాదేవ ప్ర
సాదంబునకై భుక్తిముక్తిదుండును దయాసముద్రుండు నగు నమ్మ
హాదేవుం బూజసేయుం” డని సూతుండు పరమదయాసమేతుండై
యుపదేశించిన విని నైమిశీయమహామునులు పరమగురుండును నా
త్మహితప్రదుండును నగు సూతునకు మహీతలంబున దండవత్ప్ర
ణామంబులాచరించి పూజించి దేవదేవుండును నంబికాపతియును
శంకరుండును నగు శివుండే సర్వజంతువులచేత సార్వకాలంబు
నుపాస్యుండును భుక్తిముక్తిదుండును నగువాఁడని నిస్సందేహం
బుగా నెఱింగి రంత వారివలనఁ దచ్ఛిష్యప్రశిష్యులును సర్వభూతం
బులును మహాదేవుండె సర్వపూజ్యుండని యెఱింగి పూజించుచుండి
రంతయు. 108

ఈశ్వరపూజావిధానతత్ఫలములు

తే॥ నెయ్యమున సూతునకు నైమిశీయ్యమునులు
వినుతులొనరించిపలికిరి విమలభక్తి
"భుక్తిముక్తిమఱొక్కండె పురహరుండు
శివుఁడటంచును దెలిసె మాచిత్తమునకు॥ 109

తే॥ నీలకంఠుండు పరముండు శూలపాణి
యగుమహాదేవుఁబూజింప నగునుభుక్తి
ముక్తులప్పూజయొనరించుయుక్తిమాకుఁ
దెలియఁగాఁజెప్పుమా సూత! ధీసమేత!"॥ 110

కం॥ అనవినిసూతుండిట్లను। "వినుఁడీపరమేశుపూజ వేదస్మృతులన్
గనవచ్చు వాని నిత్యం।బును భక్తింజేయ భుక్తిముక్తులుగలుగున్

సీ॥ స్నానంబుచేసి విశాలదేశమునందు
గోమయాలేపితధామమునను
సమధరాస్థలి సుఖాసనమునఁగూర్చుండి
మునివృత్తియై యుదఙ్ముఖముదనర
శుచియై విచిత్రితశుద్ధపీఠమునందు
సమధికాగమోక్త శాస్త్రసరణి
సిద్ధలక్షణపూర్ణ శివలింగమునునిల్పి
హృతయాంబరంబునఁ బొదలుచున్న
యమ్మహాలింగమూర్తి బాహ్యాసనస్థ
లింగమునఁగూర్పవలెఁ దదాలీనబుద్ధిఁ
బ్రణవమంత్రంబుచేత నీపగిదిఁజేయ
వలయు సద్గురు గురుకృపాజలముకలిమి॥ 112

క॥ వడిఁబీవఁజొచ్చెబోరునఁ।బడమటిగాడ్పులు మహోష్ణభరణశీలన్
జడనిధిసంభృతభాస్వ।ద్బడబానలశిఖలఁగలసి పఱతెంచెనన్ ॥208
తే॥ గరిమ నఖిలర్తువుల వేయికిరణములను
బూనికను సర్వజంతువితానదేహ
దాహమునకయి యవ్వేళఁ దాల్పఁజాలు
ననినకై వడి వేడిమి నినుఁడుమెఱసె॥ 209
క॥ మెండుకొనిపుండరీకోభ।వాండకరండములనిండి యతిచండంబై
యెండ వడిఁగాయఁజొచ్చె న।ఖండంబుగ నగ్నిగురియుకై వడిఁబుడమిన్॥
తే॥ వరుస సరసుల జీవనస్ఫురణమెడలె
నహరహముఁ గుందెఁ గువలయం బాత్రిచేత
నినుఁడపుడు పంకజాతమైఅని మహోగ్ర
తేజమునమీఱ నిటులౌట నైజమొకద॥ 211
క॥ పరలోకతాపకృద్భా।స్కరకరసాంగత్యమునకు శ్వసనాశనరా
డ్గరళాగ్నులుచనుదెంచెడి।సరణులగతిఁ జిల్లుటలు రసాస్థలినెఱసెన్॥
తే॥ భవుఁడుతగవిష్ణుపదవిష్ణుపది జటాంత
రమునసుంచుట యయ్యుష్ణశమముకొఱకె
పద్మనాభుఁడు జలరాశిభవనుఁడౌట
పరఁగనయ్యుష్ణమునకును వెఱచికాదె॥ 213
చ॥ స్తనహిమశైలముల్ ఘనభుజాబిసముల్ కచశైవలంబులున్
వినుతవళీతరంగములు నిర్మలనాభిసరోవరంబులున్
గనదధరామృతంబులు వికస్వరభాస్వరహాసచంద్రికల్
తనువులుచల్లసేయ సతులం బతులొంది సుఖించిరత్తఱిన్ ॥ 214
తే॥ సకలజనముల తృష్ణోపశాంతిసేయు
తక్రమవ్వేళఁ బానీయధామములను
బరఁగనొనరించె బహుజలపాన మింక
నితరులగుప్రాణుల విదాహ మెన్నవశమె॥ 215

సీ॥ తొడలపైఁ జేర్చుక తోరంపుఁబాదముల్
సిరియు భూదేవియుఁ జేరియొత్త
భాసురేందీవరప్రస్ఫురద్విగ్రహా
వరణాసంపద హారిద్వస్త్రమమర
వేత్రదండముఁబూని సూత్రవతీభర్త
యమరుల కోలాహలము నుమాన్ప
వేయిఱేకులుగల్గు వెల్లతమ్ములతోడ
హాయలుఁజూపెడు నేత్రయుగముమూసి
నిద్రఁజెందెడు దగంగ నిర్నిద్రరత్న
ముద్రితాత్యుద్రదుగ్ధసముద్రమధ్యఁ
గాద్రవేయఫణాతల్పకంబునందు
మాధవుండు తదాషాఢమాసమునను ॥ 216

శా॥ జీమూతాఖ్యవహించె భాసురశిరస్సీమాపత సంబుగా
జీమూతంబులు పూనెఁ దద్భవనద్రీనాత్మఁగాంక్షించి ము
న్నామంబూనినబర్హికోటికి శరణ్యం బేర్చెదక్ వీని నే
వేమా ఱెత్తెఱినన్నలీల శిఖి యుర్వీధ్రాళి హెచ్చంగఁ దుక్ ॥ 217

సీ॥ శాత్రవచయసమిజ్జయఘనాభ్యుదయాప్తి
నలరారి హారిసహాయత్వమొంది
కీచకహారిబలాక్షీణలీలఁ జెలంగి
పున్నాగజాలవిభూతినణఁచి
సుందరకాంచనస్యందనచక్రము
లుర్విపాల్చేసి మాయలనడంచి
బాణాసనశరాళి భస్మంబుగావించి
పరవీరవరుల పే రరుదుచేసి
రన్యకీలాలసద్గతి రహిదనర్చి
మేలిమిప్రతాపదీప్తుల మిన్నుముట్టి

క॥ వడివీవఁజొచ్చెబోరున । బడమటిగాడ్పులు మహోష్ణభరణశ్రీలన్
జడనిధిసంభృతభాస్వ । ర్బడబానలశిఖలఁగలసి పఱతెంచెననన్ ॥208

తే॥ గరిమ నఖిలర్తువుల వేయికిరణములను
బూనికను సర్వజంతువితానదేహ
దాహమునకయి యవ్వేళఁ దాల్పఁజాలు
ననినకైవడి వేడిమి నినుఁడుమెఱసె॥ 209

క॥ మెండుకొనిపుండరీకోభ । వాండకరండములనిండి యతిచండంబై
యెండ వడిఁగాయఁజొచ్చె న । ఖండంబుగ నగ్నిగురియుకైవడిఁబుడమిన్ ॥

తే॥ వరుస సరసుల జీవనస్ఫురణమెడలె
నహరహముఁ గుందెఁ గువలయం బార్తిచేత
నినుఁడపుడు పంకజాతమైలని మహోగ్ర
తేజమునమీఱ నిటులౌట నైజమొకద॥ 211

క॥ పరిలోకతాపకృద్భా । స్కరకరసాంగత్యమునకు శ్వసనాశనరా
డ్గరళాగ్నులుచనుదెంచెడి । సరణులగతిఁ జిట్లుటలు రసాస్థలినెఱసెన్ ॥

తే॥ భవ్యుఁడుతగవిష్ణుపదవిష్ణుపది జటాంత
రమునసుంచుట యయ్యుష్ణశమముకొఱకె
పద్మనాభుఁడు జలరాశిభవనుఁడౌట
పరఁగనయ్యుష్ణమునకును వెఱచికాదె॥ 213

చ॥ స్తనహిమశైలముల్ ఘనభుజాబిసముల్ కచశైవలంబులున్
వినుతవళీతరంగములు నిర్మలనాభిసరోవరంబులున్
గనదధరామృతంబులు వికస్వరభాస్వరహాసచంద్రికల్
తనువులుచల్లసేయ సతులం బతులొంది సుఖించిరత్తఱిన్ ॥ 214

తే॥ సకలజనముల తృష్ణోపశాంతిసేయు
తత్క్రమవ్వేళఁ బానీయధామములను
బరఁగనొనరించె బహుజలపాన మింక
నితరులగుప్రాణుల విదాహ మెన్నవశమె॥ 215

సీ॥ తొడలపైఁ జేర్చుక తోరంపుఁ బాదముల్
సిరియు భూదేవియుఁ జేరియొత్త
భాసురేందీవరప్రస్ఫురద్విగ్రహః
వరణసంపద హారిద్వస్త్రమమర
వేత్రదండముఁ బూని సూత్రవతీభర్త
యమరుల కోలాహలము నుమాన్ప
వేయితేకులుగల్గు వెల్లతమ్మలతోడ
హాయలఁ జూపెడు నేత్రయుగము మూసి
నిద్రఁ జెందెఁ దగంగ నిర్నిద్రరత్న
ముద్రితాత్ముద్రదుగ్ధసముద్రమధ్యఁ
గాద్రవేయఫణాతల్పకంబునందు
మాధవుండు తదాషాఢమాసమునను ॥ 216
శా॥ జీమూతాఖ్యవహించె భాసురశిరస్సీమావతంసంబుగా
జీమూతంబులు పూనెఁ దద్భవసద్రశ్రీనాత్మఁ గాంక్షించి ము
న్నామంబూనినబర్హికోటికి శరణ్యం బేర్చెదట్ వీని నే
వేమా ఱిత్తఱిసన్నలీల శిఖి యుర్వ్యుద్ధాళి హెచ్చంగనుఁ ॥ 217
సీ॥ శాత్రవచయసముజ్జయఘనాభ్యుదయప్రాప్తి
నలరారి హరిసహాయత్వ మొంది
కీచకహారిబలాక్షీణలీలఁ జెలంగి
పున్నాగజాలవిభూతి నణఁచి
సుందరకాంచనస్యందనచక్రము
లుర్వి పాల్చేసి మాయలనడంచి
బాణాసనశరాళి భస్మంబుగావించి
పరవీరవరుల పే రరుదు చేసి
రస్యకీలాలసద్గతి రహిం దనర్చి
మేలిమిప్రతాపదీప్తుల మిన్ను ముట్టి

సంభ్రమస్ఫూర్తితోఁ ధనంజయుఁడు మెఱసె
నొనరన వ్వేళఁదగ మహావనులయందు॥ 218

మ॥ జలతృష్ణన్ క్షితిభృద్గుహాచయములోఁ సంతాపముం బొందుచున్
గలభద్విట్కుల మస్తదిక్కులదరన్ గర్జిల్లి యార్వంగ మ
ర్త్యాలకుం దోఁచుఁ బ్రచండదావమున నాయుర్వీధరాశ్యంబులు
జ్వాలారౌద్రోద్ధతి నార్చెనో యనఁగ భీష్మంబైన గ్రీష్మంబునన్॥ 219

వ॥ ఆసమయంబున॥

క॥ పంచాగ్నిమధ్యమంబునఁ బంచాననునిం గుఱించి భక్తిని భూభృ
త్పంచాస్యనందనుండు ప్రపంచము వెఱఁగంద ఘనతపం బొనరించెన్॥

శా॥ ప్రావృట్కాల మహోఘమేఘపటలీప్రత్యగ్రగజాగ్రద్యుతి
శ్రీవిద్యుద్వరపుంజసంజనితనిస్సీమోగ్రగర్జార్భటీ
భావాసహ్యపరద్విపద్విదారుప్రారంభగంభీరఘో
షావిర్భూతజయోద్యమాద్రిబలహార్యత్వంబుతోఁడన్ దగెన్॥ 221

చ॥ ధళధళదివ్యకాంతుల నుదారములై తగెఁ జంచలాలతల్
పెళపెళతీవ్రనాదముల భీష్మములయ్యెను మేఘఘోషముల్
గళగళనిస్వనంబుల జలస్థలులం గనుపట్టె భేకముల్
సలలితలీల వర్షదివసంబులయందు విచిత్రవైఖరిన్॥ 222

క॥ అభ్రమ్ముగప్పె సభ్రము లభ్రసరిజ్జూటకంఠహారిసిలతమో
లభ్రమరాంజనభూభృద్విభ్రాజదదభ్రకాంతివిభవములగుచున్ 223

సీ॥ సురసరిర్ఝురచర ద్వరహారిత్కరకర
స్ఫూర్తి రాలిన నీరుబుగ్గలనఁగ
భటులగర్జామహార్భటినుల్కి దివినుండి
తనరంగ డుల్లిన తారలనఁగ
దధిమహోదధి పయోధరమాని వెడలంగఁ
గ్రక్కిన తత్ఖండగణములనఁగఁ

ప్రావృట్సమయ మహారమ్యవంశాటవి
నందుండిపడిన ముత్యంబులనఁగఁ
జంభభిద్వనపుష్పోపచయవిరాజ
దనిమిషానిమిషేక్షణాహాస్త్రవారి
జాతగళదుల్లసత్పారిజాతవికచ
పుష్పములనంగఁ గరకలు భూమిబడియె॥ 224

క॥ మండితవనభృన్మదవే దండలసద్గండరీణదానముక్రియ ను
ద్దండగతివృష్టిగురిసె నఖండముగాఁ బాము ప్రేలఁగట్టినలీలన్॥ 225

సీ॥ తతబహిస్థలకృతాంచితతపస్సామ్రాజ్య
యతికోటి యమృతాప్తి నతిశయిల్లె
వర్ణనీయాఖిలవనకదంబంబులు
పరిపూర్ణఘనపుష్పభరములయ్యె
సురుచిరసారసాకరసమూహంబులు
స్థిరకమలోల్లసచ్ఛ్రీలఁదనరె
కమనీయసానుమత్కటకభూభాగముల్
శంబరాడంబరోజ్వలములయ్యె
సాంద్రసేతూన్నతతటాకసముదయంబు
భూరిజీవనజాతవిభూతిఁదనరె
ధరణి నేమనిచెప్పఁ దత్సమయమందు
సరవి శ్లేషార్థరతులు నైజంబె కాఁగ॥ 226

తే॥ కర్షకహలాగ్రభేదనోత్కటకఠోర
రత్నగర్భాంతరోద్వాంతనూత్నగారు
డాశ్మసంతతులనఁగ సస్యాంకురములు
నవ్యరేఖానుగతులఁ గానంగఁబడియె॥ 227

తే॥ నారదాగమవేళ స్వాంతము లిగుర్చె
సత్కదంబంబులకు ధరాస్థలమునందు

సంభ్రమస్ఫూర్తితో ధనంజయుఁడు మెఱసె
నొనరన వ్వేళఁదగ మహావనులయందు॥ 218

మ॥ జలతృష్ణన్ క్షితిభృద్గుహాచయములో సంతాపముంబొందుచున్
గలభద్విట్కుల మస్తదిక్కులదరన్ గర్జిల్లియార్వంగ మ
ర్త్యులకుం దోఁచుఁ బ్రచండదాహమున నాయుర్వీధరాశ్యంబులు
జ్వాలరౌద్రోద్ధతి నార్చునోయనఁగ భీష్మంబైన గ్రీష్మంబునన్॥ 219

వ॥ ఆసమయంబున॥

క॥ పంచాగ్నిమధ్యమంబునఁ బంచాననునింగుఱించి భక్తిని భూభృ
త్పంచాస్యనందనుండు ప్రపంచము వెఱఁగంద ఘనతపంబొనరించెన్॥

శా॥ ప్రావృట్కాల మమోఘమేఘపటలీప్రత్యగ్రగజాగ్రద్ద్యుతి
శ్రీవిద్యుద్వరపుంజసంజనితనిస్సీమాగ్రగర్జార్భటీ
భావాసహ్యహరద్విపద్విషదురుప్రారంభగంభీరఘో
షావిర్భూతజయోద్యమాద్రిబలహార్యత్వంబుఁ జూడన్ దగెన్॥ 221

చ॥ ధళధళదివ్యకాంతుల నుదారములై తగెఁ జంచలాలతల్
పెళపెళతీవ్రనాదముల భీష్మములయ్యెను మేఘఘోషముల్
గళగళనిస్వనంబుల జలస్థలులం గనుపట్టె భేకముల్
సలలితలీల వర్షదివసంబులయందు విచిత్రవైఖరిన్॥ 222

క॥ అభ్రమ్ముగప్పె నభ్రము లభ్రసరిజ్జూటకంఠహారిసిలతనూ
లభ్రమరాంజనభూభృద్విభ్రాజదభ్రకాంతివిభవములగుచున్ 223

సీ॥ సురసరిఝ్ఝురచర ద్వరహారిత్కారకర
స్ఫూర్తిఁ రాలిన నీరుబుగ్గలనఁగ
భటులగర్జామహార్భటినుల్కి దివినుండి
తనరంగఁ దుల్లిన తారలనఁగ
దధిమహోదధి పయోధరమాని వెడలంగఁ
గ్రక్కిన తత్ఖండగణములనఁగఁ

ప్రావృట్సమయ మహారమ్యవంశాటవి
నందుండిపడిన ముత్యంబులనఁగఁ
జంభభిద్వనపుష్పోపచయవిరాజ
దనిమిషానిమిషేక్షణాహస్తవారి
జాతగళదుల్లసత్పారిజాతవికచ
పుష్పములనంగఁ గరకలు భూమిబడియె॥ 224

క॥ మండితవనభృన్మదవే దండలసద్గండరీణదానముక్రియ ను
ద్దండగతివృష్టిగురిసె నఖండముగాఁ బాము ప్రేలఁగట్టినలీలన్॥ 225

సీ॥ తతబహిస్థలకృతాంచితతపస్సామ్రాజ్య
యతికోటి యమృతాప్తి నతిశయిల్లె
వర్ణనీయాఖిలవనకదంబంబులు
పరిపూర్ణఘనపుష్పభరములయ్యె
సురుచిరసారసాకరసమూహంబులు
స్థిరకమలోల్లసచ్ఛ్రీలఁదనరె
కమనీయసానుమత్కటకభూభాగముల్
శంబరాడంబరోజ్జ్వలములయ్యె
సాంద్రసేతూన్నతతటాకసముదయంబు
భూరిజీవనజాతవిభూతిఁదనరె
ధరణి సేమని చెప్పఁ దత్సమయమందు
సరవి శ్లేషార్ధరతులు నైజంబెకాఁగ॥ 226

తే॥ కర్షకహలాగ్రభేదనోత్కటకఠోర
రత్నగర్భాంతరోద్వాంతనూత్నగారు
డాశ్మసంతతులనఁగ సస్యాంకురములు
నవ్యరేఖానుగతులఁ గానంగఁబడియె॥ 227

తే॥ నారదాగమవేళ స్వాంతము లిగుర్చె
సత్కదంబంబులకు ధరాస్థలమునందు

నారదాగమవేళ స్వాంతములిగుర్చు
టలు నిజంబెకదా సత్కదంబములకు॥ 228

క॥ గురుతరపదగమ్యములై సరవిన్ నవరసగభీరశబ్దార్థ
స్ఫురణల సరస్వతులుతగె స్థిరనపుః సరస్వతీవిశేషములొదవన్॥

ఉ॥ స్ఫారములయ్యెసస్యము లపారములయ్యెబకావళుల్, వ్యథా
ధారములయ్యెహంసము లుదారములయ్యెనదుల్, సుగంధవి
స్తారములయ్యెగేదగులు, సారములయ్యెనుశాద్వలప్రబల
త్ఫోరములయ్యెమాలతులతోఁటలు వార్షికవేళ భూస్థలిన్॥ 230

వ॥ మఱియువర్షాకాలంబు మందీకృతనిఖిల ప్రకాశంబయ్యు నమందీకృతశిఖిప్రకాశంబై విద్యోతమానఖద్యోతప్రకరంబయ్యు నవిద్యోతమానఖద్యోతప్రకరంబై స్ఫుటనవామోదమేదురరాజీవంబయ్యు నస్ఫుటన వామోదమేదుర రాజీవంబై విభ్రాజమానాభ్రసౌందర్యంబయ్యు నవిభ్రాజమానాభ్రసౌందర్యంబై యర్జునకదంబవర్ధనంబయ్యు ధార్తరాష్ట్రకదంబవర్ధనంబై విజృంభితమహాశరంబయ్యు నఖండహరిముఖరవముఖరితదిఙ్ముఖంబై మహోత్పలాకరసదాప్రేక్షణీయమహోత్పలంబునుజీమూతసమాశ్లిష్టజీమూతంబును జీమూతవాహనహరిన్మరుత్ప్రకంపరావిరాజితంబునునై యొప్పారె. నప్పు డప్పు డమిఱేనిపట్టి బహిఃప్రదేశంబుల నిశ్చంచలుండై తపంబుసేయుచుండె నంత॥ 231

## —♦ శరదృతువర్ణనము ♦—

క॥ ధారాధరాగమంబున భూరిస్థితిగడచె, నిఖిలభువనశ్రేణి
స్ఫారానందకరములై। శారదదినములుపొసంగెఁ జారువిభూతిన్॥

సీ॥ సానుమత్తుంగాగ్రసంస్థితవరనీల
కంఠవధూ కలగానముడిగె
కాండభృద్వేష్టితాఖండరుగ్మండల
ప్రకటవిద్యుల్లతాప్రకరమణఁగె

భవ్యనీలప్రభాభాసమానానూన
వితతఘనాఘనోన్నతిఁ జెలంగ
కూలంకషాభంగఘోషణోద్యద్భంగ
నిరుపమవాహినీగరిమదనరె
తే॥ చిత్రనిస్తంద్రసాంద్రరుచిరప్రకీర్ణ
జంభభిత్కార్ముకాంచద్విజృంభణంబు
సమసె సంతతభానుగోత్సవములగుచు
లాలితములైన యాశరద్వేళలందు॥ 233

మ॥ అలరెన్ శారదవేళలన్ ఫలితసస్యాయాతనీడోద్భవా
వళిచింతోద్యదభీక్ష్ణరమ్యతరశుంభత్సింధ్వసైకప్రదో
జ్జ్వలదష్టాపదకంకణాకలితసూచప్రాంతరస్థాంచదు
త్పలగంధిజనశస్తహస్తతల విభ్రాజచ్ఛపేటార్భటుల్॥ 234

సీ॥ భంజితాంతరఖేదరంజితేందిందిర
శింజితాంచత్కుంజపుంజములను
లలితార్భకానిలచలితాగకుంత వి
గళితాసవోద్యానతలములందు
రాజితాబ్జాసనభ్రాజితాంసలహంస
కూజితోద్యత్సరిత్కూలములను
నింద్రాశ్మవైడూర్యచంద్రోపలప్రభా
సాంద్రామితోత్తుంగసౌధములను
సరసచతురవచోవిలాస రస హాసవ
నవ్యపరిరంభణామోదభవ్య సద్వి
హారకేళివినోదవిస్ఫారగతుల
సతులుపతులొప్పిరా శరత్సమయమందు॥ 235

సీ॥ జయశబ్దపూర్వకోచ్చైస్స్వనంబున మేలు
కొలుపులు వైతాళికులువచింప

మనవులు తగఁ జెప్పుకొనవచ్చు మందిరాం
గణభూమి నిర్జరుల్ కాచియుండ
నీలాదికామినీచికురుంబములు పూర్ణ
కనకకుంభంబులు ఘనతఁ దాల్ప
గార్యభారము పూను కట్టాయితంబుగ
సైన్యాధినాథుఁ డెచ్చరిక నిల్వ
నిద్ర మేల్కాంచి కలశాంబునిధికుమారి
కలికిచూపులు తననేత్రకమలములకు
భవ్యశకునైకకల్యాణభరము లొసఁగ
శౌరి కూర్చుండె నా శరత్సమయమందు॥ 236

సీ॥ ధర రత్నగర్భయౌ టిరువంద లోనుండి
వెడలిన మగరాల వెలుఁగులనఁగ
హరి మేలుకొను శుభాహములని నిర్జరుల్
గురిసిన సురశాఖివిరులనఁగ
బహుకళాధ్యుండైన పట్టిగన్గొని వెల్లి
విరిసిన కలశాబ్ధితరఁగలనఁగ
అజుఁడు మానవులకు సృజియించినట్టి మేల్
తెలిచల్వ పైఠణీవలువలనఁగఁ

గనఁ దనర్చె సురౌఘము క్కలహాభు గ్భ
వనజభు గ్వాతభుగ్వర వా గ్వశత్రు
రు గ్విషమదృ గ్విశదగు కన్దృ గ్విశాల
కోమలస్ఫూర్తులను తెల్లుగుంపులపుడు॥ 237

క॥ పంకంబులిగిరి కన్నులు। పంకములయ్యెన్ సుగంధబంధురవికస
త్పంకేజరజఃపాళీ। సంకీర్ణములగుచుఁ బిదప శారద వేళన్॥ 238

సీ॥ ఘనసార లామజ్జక లవంగసలిలముం
తస్సీమఁ జల్లఁగాఁ ద్రావిత్రావి
బంధురసౌరభ్యపాటీరపంకంబు
లలిఁదాపఘుణఁగంగ నలఁదియలఁది
మాలతీసుమమిళన్మహితతల్పంబులఁ
బూర్ణవిభ్రాంతిచేఁ బొరలిపొరలి
మధుకరశుకపికమధురకోలాహల
స్వనములు చెవిసోఁక వ్రాలివ్రాలి
భాసురమనోజ్ఞనర్మగర్భప్రశస్త
వచనరచనల జీవితేశ్వరవితతికి
బరఁగ సకియలచేఁ జెప్పిపంపిపంపి
విరహిణీలోక మొప్పు నవ్వేళయందు॥ 239

వ॥ మఱియు నా శరద్వాసరంబులు సల్లలితభిల్లహల్లకపాణీసంగతసంగీతజాతచేతోమోదవిస్ఫురద్ఘోషపాన్మిళిత లలితమలయవలయపటీరతరునికరసుకరబంధురసుగంధధురంధరమంథరగంధవహస్తనంధయపరంపరాపరికంపమానకబంధజాతసౌగంధికబృందనిష్యందమానమధురమధురసపారణపరాయణ రంగద్భృంగిసంగీతరవానుషంగ చక్రాంగరథాంగ విహంగకులకోలాహలవిరాజమాన నాళీకాకరతీరనితంబినీనితంబబింబవిడంబమాన సాంద్రచందాతపసదృశాఖండపాండుర శీతలసికతాతలంబులవలనను, సికతాతలంబుల సుస్నాతులై సిద్ధాసనంబుల నుండిమంత్రలయహఠరాజయోగంబు లనుష్ఠించుయోగీశ్వరులవలనను

నన్నుఁ దోడ్కొనిపోయి మన్ననల్ గావించి
గూర్చె సహాయులం గొంతమంది
తానెఱింగినయట్టి ధన్యాత్ములకు నెల్ల
బోధచేసి మరల్చె బుద్ధినిందు

---

......నేను సంగం జాగర్లమూడి అనే గ్రామము వెళ్లినాను......ఆ గ్రామములోని బ్రాహ్మణబృందమునందఱిని నొకచోటికిరప్పించి ప్రస్తుత మహశాలలుచేయుచున్న నిందయును దానికి తాముచేయుచున్న నిశ్చయప్రయత్నమున్ను ఒకగంట వెలువడించినాడ. తమప్రయత్నమునుగూర్చి యందఱు అనేకవిధముల కొనియాడిరి......ద్రవ్యసహాయమును చేయఁబూనిరి......త్వరకాలములోనే వారొనరించెదు సహాయద్రవ్యమును తమకు పంపించెదను. యింతియేకాక యీ తేదీననే మా గ్రామములోనుండెడు బ్రాహ్మణబృందమునందఱినిచేర్చి ప్రస్తుతము తమయుద్యమమునుగూర్చి వారితో ముచ్చటించగా వారందఱు అపరిమితానందమునొంది తమయుద్యమమును కొనసాగునట్లు వివిధముల ప్రార్థించుటయేగాక వారు తమపత్రికకు చందాదారులుగాచేరుట కియ్యకొనిరి.

దుగ్గిరాల }
13-9-08 }
తాండ్ర నృసింహశాస్త్రి వ్రాలు

......చాలామంది......యేతీరునయినను ఒకపర్యాయము యీదుగ్గిరాలకువచ్చి తమ స్వరూపస్వభావమును కనుపరచి వెళ్లవలయుననిన్ని కోరుచున్నాను......యీ అయిదుగురు చందాదార్లకు గతించిన రెండుమాసముల పత్రికలున్ను కంప్లయింటునకళ్లున్ను వీ, పీ, గాపంపిస్తే వెంటనే తమచందాధనము నంపెదమని నిన్నటిదినమున మంచికలపూడిగ్రామములో నాయెదుట కంఠరవేణా చెప్పినారు......తాము యెప్పుడు యీదుగ్గిరాలకు దయచేయునదిన్ని ముందుగా ఒకవుత్తరముద్వారా నాకు తెలుపవలెను......కొద్దిలో కొంతచందాధనము పోగుచేసి పంపుచున్నాను......

18-9-08 తాండ్ర నృసింహశాస్త్రి వ్రాలు

......తాండ్ర నృసింహశాస్త్రి...... ............ది 8-10-08

......యీపదిమందియొక్క చందాధనము ముందుగా తమకార్యస్థానమునకు......పంపుచున్నాను.

......మహారాజశ్రీ సంగంజాగర్లమూడి కాపురస్థులగు క్రొత్త శివలింగయ్యగారిపేర వారంరోజులక్రిందట నేను వ్రాసినవుత్తరములో పోషకులుగాగాని సహాయులుగాగాని యుండవలసినదనిన్ని యీ అభినవసరస్వతికి తమరండగానుండుడనిన్ని వ్రాసినాను.........

సలిపెనింకను నెన్నియో సాయములను
శ్రీకరుండగు తాండ్రనృసింహశాస్త్రి
చాలనటు కభినవసరస్వతికి మున్ను
వ్యాప్తిగలిగించినటువంటి యనఘుఁ డితఁడె. 228

క॥ ఈరీతి మొదటిసంచిక, సూరిజనస్తోమమునకు స్తుతిపాత్రంబై
మీఱుచునుండఁ బ్రబోధిని, ప్రారంభము చేసె ? దూఱు నత్యంతముగన్

తే॥ ఆప్రబోధినితిట్లకు నవలి నెలల
*నుత్తరంబిడెనాపేప రుచితరీతి

---

? 1908 సం॥ జూన్, జులై, ప్రబోధిని,

(అభినవసరస్వతి)

అవాచ్యప్రసంగములతో నీపత్రిక యభినవముగ బుట్టినది. పురిటిలోనుండి యనాఘ్రేయములగు నశుద్ధవాసనల జిమ్ముచున్నది చెడుగవులుతో నెలకొనిన యీపసికూనను పెద్దపురిటిలోనే వెన్నెమ్మ తన్నుకబోవునేమోయని సంశయించుచున్నాము కాని తాను చెప్పరాని వాని చేపట్టినను వెన్నెమ్మ యీపసిబిడ్డ తండ్రికి పెద్దాదుపడుచట! దయదలచునని తండ్రి యూఱుచున్నాఁడు! పాలకుమాత్రము దేవులాడుకొనుచున్నాఁడు. అయినను పసిబిడ్డలపాలిటి పెనిమిత్తియగు నీవెన్నెమ్మ మిన్నకుండునా? అయ్యో! పాపము పాలులేనియీపసిబాలయెవని పాలఁబడునోకదా! ఉగ్గుపాలతో నేగొంతుపూడ వరిగింజవేయఁగలము గాని శిశుహత్యకు వెఱచి కొన్నిదినవారములవఱకు సైరించుచున్నాము. కష్టపడి కన్నతండ్రి జాగ్రత్తతో బోషించుకొనునుగాక!

* 1908 సం॥ అక్టోబరు, అభినవసరస్వతి,

ఆర్యులారా! ప్రబోధినీకారుఁడీపత్రిక 1వ సంచికపై నాక్షేపించి వ్రాసినమాట వింటిరా? పసిబిడ్డలపాలిటి పెనుమిత్తియై వెన్నెమ్మయని యొకరత యున్నదఁట! అది నెలబాలయైన యీయభినవసరస్వతిని దన్నుకొనిపోఁజూచుచున్నదఁట. ఆవెన్నెమ్మ తానుజెప్పరానివానిఁజేపట్టినను నీపసిబిడ్డతండ్రియైన నాకుఁ బెద్దాదుపడుచఁట. అందువలన దయదలచునని నేనూరుచున్నానఁట...... తాను బ్రాగ్దేశీయుఁడౌటఁ గడు నాగరికుఁడవనియు, బుద్ధిశాలిననియు, నిందలియర్థము నందఱును గనుఁగొనలేరనియు నిట్లు వ్రాసినాఁడు,

ఎన్నాళ్ళనుండియో తనమనసుననున్న కక్కసమంతయు వెళ్లబోసి నీముక్క వ్రాసినాఁడు. కానిమ్ము, ఆ చెప్పరానివానిమాట ముందు యోజింతము. జగముపుట్టఁగాఁ బుట్టి చతుర్ముఖునకిల్లాలయి సకలదేవతాపూజనీయయయిన జగన్మాతయే నిరశనవ్రతుఁడైన శరత్త్రియ యొనరించిన తపమునకు మెచ్చివచ్చి యాయింట నవతరించెఁగానివారిచిన్నదివలె నెన్నఁడెవ్వరిచే వినబడనిదై యొక్క వారికిమాత్రమే యూహనీయయగు సామాన్యకాదు. అట్టిదానిపయికి, దన్నుకొనిపో నొకవేళ శత్రుప్రేరితయయి వెన్నెమ్మవచ్చినను గంసప్రేరితయయి భగవదవతారమయినవెన్నునికిఁ జన్నియవచ్చినచెన్నమ్మగతియేపట్టును. ఇదియునుంగాక యభినవసరస్వతి పురిటిలోనే యవాచ్యప్రసంగములతో నశుద్ధములగుదుర్వాసనలతో బయలుదేరినదనియు నేను బాలను దేవులాడుచున్నాననియు వ్రాసిరి. మాకుఁ బదిదినములవఱకే పురుడుండుమర్యాదగాని పదిదినములు గడచి నామకరణమయినతర్వాతఁగూడ నుండునది లేదు......ఒకచెంప నభినవసరస్వతియని యుచ్చరించుచు మరలఁ బురుడనియనుట వారిబుద్ధికౌశల్యమునకేతగు, బురిటిలోమాత్రము లోకముతోపాటు మాపిల్లలకు దుర్వాసనయుండుమాట సత్యమే. వారంతేఁ బ్రజాపతులుఁగానఁ బురిటిలోఁగూడ వారిపిల్లల కత్తరువాసనయే పెట్టుకొనిరి. ఆ ఘుమఘుమాయింపులు మాపిల్లల కెప్పటికినిరాదు. ఉన్నప్పటినుండి పరపురుషులువచ్చి పయినఁబడుచుందురు. ఉగ్గుబాలతోనే గొంతుపూడ వరిగింజవేయగలిగియుఁ బ్రకృతము శిశుహత్యకు వెఱచి కొన్నిదినములయినతుద స్త్రీహత్య గావింతురఁట......సాధ్యమైనచో శిశుహత్యకు వెఱవకపోవచ్చును, స్త్రీహత్యకు వెఱవకపోవచ్చును, గోహత్యకు వెఱవకపోవచ్చునుగాని, యభావమందు విరక్తిలేకున్ననెట్లు? గరుడధ్వజుఁడు కడుపునఁబడ్డదాదియే కంసుఁడు కసిమసంగి కావలసినన్ని కానిపోనిచేతలు గావించెగాని కడకుఁ గాలుపురికి గమనముకట్టుట తనపాలేయైనది......మాసరస్వతి బాలయేయగుఁగాక, రాళ్లఁబొడచినను జావులేదు. అందఱును బాలలకు బాలకయియే దేవులాడుదురుగాని పాపాల కెవ్వరును దేవులాడరు. మాపత్రికయందలి ప్రసంగములు సత్కులప్రసూతులకును రుజామార్గప్రవర్తకులకును వాచ్యములుకాని నాస్తికులకు......నవాచ్యములే, పదిదినములవఱకు పాలివారినే యశుద్ధులఁజేసెడి పసిపాప నశుద్ధవాసనల జిమ్ముటకాక్షేపించినయవివేకిని మరలనాక్షేపించుటకన్న నవివేకమే లేదని యిప్పటి కింతటితో విరమింతును.

1908 సం॥ అక్టోబరు ప్రబోధిని,

(అభినవసరస్వతి)

నీతిరహితములగు తుచ్ఛప్రసంగములే ప్రధానవ్యాసములుగాగలది యీపత్రిక యొక్కటియె పల్లెనాఁటిలోఁబుట్టి ప్రబలినది. ఇందలి యసంగతప్రసంగములకుఁ బ్రత్యుత్తరమిచ్చుటకు నించుకయయిన మాకవసరము గానుపించదు. ప్రపంచమునం దెన్నియో వార్తాపత్రికలు కలవు. అవియన్నియు నొకసంఘమునుగూర్చియో, యొకమతమునుగూర్చియో, యొకవిద్యనుగూర్చియో, యొకభాషనుగూర్చియో, యొకదేశమునుగూర్చియో, లేక యన్నిటిగూర్చియో, అభివృద్ధినిగోరి పాటుపడుచుఁ దమముఖ్యోద్దేశము ప్రధానవ్యాసములయందు వెల్లడించుచు నెట్లయినఁ బ్రజలనుద్గతికిఁదెచ్చుట స్వాభావికమైయున్నది. యీయభినవసరస్వతియో ప్రత్యేక మొకసంఘమునుదూషించుటయే ప్రధానోద్దేశముగ గానుపించుచు దుదకు గన్నుగానక దన్నుదాఁ దిట్టుకొనుచున్నది. ఇట్టియున్మత్తప్రలాపముల కొకవేళఁ బ్రత్యుత్తరమివ్వ నుద్యమించితిమేని త్రాఁగుబోతువానిఁ బలుకరించినట్లగును......మురికినీటిగుంటను కదిలించినకొలఁదిని దుర్వాసన హెచ్చుచుండును గాన నీతుచ్ఛపువ్రాతల ఖండింపఁబూనుట యనర్హగ్రంథములకుఁ బ్రబలహేతువని విడిచెదము. అనేకులు స్వకులస్థులు చివాట్లుపెట్టి సవరింపఁబూని శ్రమపడి నిరర్థకమునివిడిచిన నట్టిదానితోడ మాకేమిప్రమేయము? వారిమాటల విని బుద్ధితెచ్చుకొనిన తెచ్చుకొనవిండు లేకున్న తనదుర్మార్గముననే పడియుండనిండు

ఏతద్విమర్శము.

1908 సం॥ నవంబరు డిశంబరు (అభినవసరస్వతి)

ప్రపంచమునఁ బ్రచురింపఁబడుపత్రికలు బహుజనసమ్మతములయి పలువిషయములఁ బ్రశంసించుచుండ నందుఁ బ్రబోధినిమాత్ర మొక్క కంసాలులయభివృద్ధిఁగోరియే వెలువడుచున్నయది...ఈప్రబోధిని వెలువడినను వెలువడకుండినను లోకమున నానాఁటికి నాగరికతబలియుచుండుటచేఁ గంసాలులు కలావంతులగుదురనుటకుమాత్ర మించుకంతయు సంశయముండదు. ఒక్క కులాధికులు కారనియే నాయాశయముకాని తక్కినవిషయములలో «తుష్యతు దుర్జనః» అను న్యాయమున వృద్ధికివచ్చినపత్తురుగాక నూఱుకల్లలాడి యొకయిల్లుజేయుమనినరీతి విద్యాహీనులయియున్న స్వకులజాల నుద్ధరించుటకై...చేసెడి యుద్యమముమాత్రము శ్లాఘ్యతమమే.

కులాధిక్యతంగూర్చి ...... పడెడిపాటుమాత్రము చివరకు జడమానిష్ఠుఁడగు చంటివాఁడు చందమామనుబట్టుటకై చేతులుచాచుక్రియ ననుకరింపకపోదు. శ్లో॥ "స్వగృహేపూజ్యతేమూర్ఖః"॥ అనున్యాయమున మూర్ఖుఁడితరస్థలములలో వాక్పాత్రముచేనైన సంభావింపఁబడకున్నను నింటమాత్రము పెండ్లముబిడ్డల నేడ్పించుకొనితినును. అటులనే ముఖ్యవర్ణులముచ్చటయటుండఁ హీనవర్ణులచేనైన నించుకంతపూజవడయనికంసాలులు తమలోఁదమ కోహో మీరుపెద్దలన్న మీరుపెద్దలని పరస్పర గౌరవములుసలుపుకొనుచు సంతోషపడినను నాలుగుముక్కలుచదువుకొనిమనపూర్వులు కొండమీఁదనుండి క్రిందఁబడిరనియు, మనపూర్వులు కడుపులెండ నన్నముఁదినిరనియు, మనపూర్వులు కొయ్యలు లెస్సఁజెక్కఁగలిగిరనియు, వ్రాసికొనుచు మూర్ఖతముల మూఁడుభుజాలు గాఁ బొంగింపఁగలిగినను నెవ్వరిసొమ్మయుఁ గర్చుగాలేదు. తండ్రి కొడుకునెత్తికొనిముద్దాడునపుడు బంగారుఁపుకొండనియు, నన్నేలెడిదొరయనియు, నాపాలిటివేల్పనియు, నెన్నియోపలుకులుపలికి యాత్మను సంతృప్తిపఱచుకొనుఁగాని యాకొమరుఁడెన్నటికిని నితరులకడమాత్రము పైశబ్దములచే వాచ్యుఁడుకాఁబోఁడు. ......సీ॥ "జనియించితిమి సర్వజనవందనీయ సద్బ్రహ్మాన్వయపుఁ బయోరాశియందు" అనివ్రాసికొనుటకుసాహసించిన కంసాలి యెట్టిదుష్కృత్యమునకైన సాహసించును......బత్తులాగా......అఖిలవేదశాస్త్రములను నాకాముదిరగవేసి యిఱువది హాయనములు పరిశోధించినను విశ్వబ్రాహ్మణశబ్దముకాని, తదర్థవాచ్యులుమీరనికాని, తద్వాచ్యులకీయధికారముకలదనికాని, తేలదు. అట్లుతేల్చెడివిద్వాంసులు మీజాతినున్నవారునకు విశ్వబ్రాహ్మణపారశేయశబ్దములకు సరియైనవ్యుత్పత్తిఁజెప్పి సశాస్త్రముగ సయుక్తికముగ మీయందు సార్థకతపఱచి ముందునెలపత్రికలోఁ బ్రచురించునటులఁజేయుఁడు. ఇదియునుఁగాక పూర్వముమీరు దేవునకేమి దేవునకుందేవుఁడగు భూదేవునకేమి భక్తులరై పతిఁగొలిసినకతమ్మునఁ దచ్ఛబ్దతద్భవమగు బత్తులను ప్రతీతి వడసితిరి. "పోదుసుమీకీర్తికాంత పొందినపిదపన్" అనునీతికనుగుణముగ మధ్యమధ్య మీలోఁ గొందఱు వివేకదూరులై దురహంకారమున వర్తించినను బత్తులన్న పేరుమాత్రము మాయలేదు......నిజాముదేశమందంతటను గంసాలులు బ్రాహ్మణులకుఁ బూజానమస్కారములుజరుపుచు విధేయులైయుండుట కనులారఁజూచుచున్నారము. అచ్చటియగసాలులొక బ్రాహ్మణులకేగాక శూద్రాదులకునైతము భృత్యప్రాయులైవారిచే హీనసంబోధనచేసిపిలువఁబడుచునుప్రసిద్ధముగమద్యపానాదిక్రియలనాచరించుచుండుట ప్ర

త్యక్షము. అట్టి త్రాగుఁబోతులను నాత్మీయులఁ గగ్రగణ్యులముమన,, మనియూసఁగొల్పుచు
నసత్యాలాపములచేఁబత్రికనింపెడివానివిత్రాగుఁబోతుకూఁతలో లేక నావిత్రాగుబోతుఁ
కూఁతలో వేఱ చెప్పఁకొనవలసినపనిలేదు. పత్రికలేవ్రాయ మొదలిడి పండితుఁడనని పేరు
బెట్టుకొన్నవాఁడు ప్రతిపక్షులవ్రాతలు శాస్త్రీయములగుయుక్తులచే ఖండింపఁబూ
నుగాని, "కూడనురుకలేక నాచుట్టుబలాదూరు,, అన్నట్టు లిందలియసంగతప్రసంగముల
కుఁ బ్రత్యుత్తరమిచ్చుట మాకనవసరమని యెన్నటికిని వ్రాయఁడు. ఇందుకేకాబోలు
"కసిబోనియమ్మ మసిబూసుకొనె,, నన్నసామెతపుట్టినది. శ్లో॥ "విభూషణం మౌన మ
పండితానాం,, అవిద్వాంసులకు మౌనధారణమే భూషణము......ఐతే ప్రబోధినియొ
క్క జాతిని వృద్ధికిఁదేఁ బ్రచురింపఁబడ నొకజాతిని దూషింప మాపత్రిక వెడలెననిక దా
యూతఁడన్నది. కులములన్నియు నీశ్వరశంకేతితములై కలిగినవికలిగినట్లె తత్తదుచితగౌ
రవములనందుచుండినవిగాని మధ్య వృద్ధికిఁదేఁబడునవికావు. ఇపుడువృద్ధికి రావలసిన
కులమునకిదివఱకు వృద్ధిలేనట్లేకదా. ఇకఁ గులాభివృద్ధికై నీచకులస్థులందఱు నొకప
త్రికప్రచురించుకొనవలసినదే. వేదవేదాంగబోధితులేస్వై తాము బ్రహ్మకులసంభూతు
లైయున్నప్పుడు మనమిట్టివారమని యొకరికొకరు దెలుపుకొనుచుఁ బత్రికలేల వ్రాయవ
లె. బ్రహ్మక్షత్రియవైశ్యశూద్రులును, తదితరులును, తమకులాధిక్యముఁ దెలుపుకొనుచు
బత్రికలుప్రచురించుచుండుటఁ గానము. అట్టిపత్రిక వైశ్యయొకటియున్నదన్నను నది
లోకమున నీచముగావ్యవహరింపఁబడుకులమున కుత్కృష్టతఁదేవెడలినది మెఱుకకాదు
మూఁడవవర్ణమై యేకారణముననో జనులు లుప్తనిజధర్ములయివర్తిల్లుటచే యజనాధ్యయ
నదానాదులు మనకు స్మృతిసిద్ధములయియున్నవి కావునఁ దదాచరణ మర్హమని దా
నబోధింపఁబడుచున్నది. అట్టు లగసాలులును బ్రథమవర్ణులై ప్రప్రథమున శాస్త్రవిహి
తములగు సకలకర్మలును గలవారై క్షత్రియవైశ్యాదులచేఁగూడ వందితులై యున్న
ను మధ్యకాలమున నదియంతయు నంతరించి హీనస్థితికివచ్చినందున మగలమేము బుద్ధి
మంతులమై తదున్నతస్థితికిఁజే నీపత్రికఁ బ్రకటించుచున్నారమని యన్నచో శ్లో॥ 'సం
ధ్యాతిక్రమణం యస్య సప్తరాత్రమపిచ్యుతం, ఉన్మత్తదోషయుక్తో వా పునస్సంస్కార
మర్హతి' అను శౌనకోక్తి యేడుదినము లున్మత్తుఁడై సంధ్యావార్చకున్నను మగుడ
నుపనయనార్హుఁడగుననియుండ నెన్ని వేలయేండ్లక్రిందనో నన్నికర్మలును నడుగంటి ప్ర
థమవర్ణులని యెవ్వరికిఁ దెలియబడకయుండ మరలఁ దద్బ్రహ్మత్వముఁ సాధించుకొ
నువారు మొదలే ప్రాయశ్చిత్తముచే శుద్ధులుకావలెనో యొకటివిమర్శింపవలె.

## అంతఃసాక్షి ప్రత్యక్షమయ్యేవారి,

---

ఒకమానుజుఁడు తనజీవితములోఁ గొన్ని దినములు దోషియైయున్నఁ బ్రాయశ్చిత్తశుద్ధుఁడగుఁ గాని వంశములకువంశములే దోషపూరితములైయున్నఁ బ్రాయశ్చిత్తమే ధర్మశాస్త్రమందును విధింపఁబడియుండదు. దోషికిఁ బ్రాయశ్చిత్తమువినా శుద్ధిలేదు. కావున నీపత్రికమూలమున నగసాలులకుఁ గులాధిక్యమువచ్చుట గొడ్రాలికిఁ గొడుకు బుట్టుటవంటిదే కాని వేఱు కాదు. నిజమున కట్టియుత్కృష్టతవచ్చినను రావన్నను ద్వ్యణుకాల మసిఁబూసి మారేడుగాయఁ జేయు నేదియో యొక యంత్రమును బన్నినవాఁడు స్వకులాధిక్యపువ్రాఁతలేవ్రాసికొనక మరల బ్రాహ్మణుల పైఁ గలయుత్తవలె ఇరువర్ణముల వారును బ్రాహ్మణులగుట యసంగతమని బ్రాహ్మణుల నబ్రాహ్మణులఁ జేసినఁ గాని తాము బ్రాహ్మణులము కామనియూహింపరే శాస్త్రచర్చయటులుంచి లోకానుభవమే మాత్రము. ఒకనిగృహక్షేత్రారామాదులు మఱియొకని యనుభవములో 12 వత్సరములున్నంతనే ప్రథమునికి వానివిషయమయినహక్కు తొలఁగిపోవుచుండ వేలవత్సరములనుండి వీరి యధీనమయియున్న బ్రహ్మత్వము మరలఁదను కేరీతిలభింపనున్నదో యోజింపుడు.... మాపత్రికయొక సంఘమును దూషింపనే వెడలు గాక. ఒకసంఘమును భూషింపవెడలిన యాపత్రిక బ్రాహ్మణసంఘము నేమి సంఘకార్యమున సమర్పితసర్వస్వుఁడనైన నన్నేమి, మరల దూషింపదొరకొనుట చేటుకాలమువచ్చికాదా? ఇట్టియెడ నభినవసరస్వతితత్సంఘదూషణకై వెడలినను నొకతప్పుగాదు. ఐనను మత్పత్రిక యుక్తియుక్తముగను, శాస్త్రసమ్మతముగను, బ్రబోధిని బూర్వపక్షముఁ జేయుచున్నది కాని...... తిట్టుటలేదు........ యెవరికులము లెవరిఁ జీవాట్లు పెట్టి నవరింపఁబూనివిడిచినది గుంటూరువారిప్రెస్సులోఁ బ్రచురింపించిన తగాదా నోటీసులుసంపాదించిచూచినవారికిఁ దెలియఁగలదు.

---

? 1908 సం॥ అక్టోబరు ప్రబోధిని,

కామాక్షి

(అభయవచనములు)

మద్భక్తిశీలురగు విశ్వబ్రాహ్మణులారా! అభయవిహితములగు మదుక్తు లాలకింపుఁ డాలకింపుఁడు!! మీసంస్కరణోద్రేక మభివృద్ధిసేయుఁడు! మీయుత్సాహాలఁ బెనుపుఁడు! మీయుద్దేశముల నేకీభవింపుఁడు!

మీ యవ్యాజ కులభక్తి నపారముగ నొనర్పుఁడు! మీవిద్యాతేజస్సులఁ దేజరిల్లఁ జేయుఁడు! మీవిముఖులకు భీతిలకుఁడు! మీకపటసుముఖులతోఁ గలియకుఁడు! ప్రస్తుతము మీసంఘమునందుఁ గొందఱికొంత మనస్తాప మనయమైనది. అందులో దాని నగ్గలపఱచి మొగ్గరమునకుఁ దే నూహించుచున్నారు. ఈయుద్దేశము వలదువలదు. ఎవ్వఁడో యొకమూర్ఖుఁడు త్రాగుబోతుమాటలతో నోటికివచ్చినట్లు విచ్చలవిడిగూసినంతమాత్రమున మీకు హెచ్చుదగ్గునా? మీకులాధిక్యత కొలఁదియగునా? కించిద్గుణాగుణమెఱింగినసభ్యులెవ్వరును మి మ్మనాదరణసేయరు, ఆబాలిశాధము గౌరవింపరు. అతఁడాక్షేపించినకొలఁది మీయంతరంగములఁ బ్రజ్వలింపుఁడు. ఆతఁ డధికప్రసంగముల కాలవాలము. అతఁడు నాత్మదుఁడై కన్నుగానక తన్నుఁదాఁ దిట్టుకొనుచున్నాఁడు; క్రొత్తబిచ్చగాడనని కొట్టుకొనుచున్నాఁడు. జాతినీతిలేని యామాటలకు భీతిపడి యాతని కదలించుట భావ్యమా? దురభిమాను లెవ్వరో వానిమాటలువినియు, వానిచేష్టలుచూచియు, సంతసించి మేనువెంచి మనశ్చంచలురై తిరుగుచుండినమాత్రమున మీకేమితొందర? వాఁడెన్నియో వేషములువేయఁగలఁడు, వేసినయన్నిటిని తెలిసి యూరకుండుఁడు! ఇటీవల నామూర్ఖుఁడు గూఢాకారంబున మీసంఘకార్యస్థానమునకు రాలేదా? వచ్చి తనపేరు వెళ్లఁబెట్టెనా? లేదులేదు. మాఱుపేరు పెట్టికొని తన యనామకత్వమే స్థిరపఱచెఁగదా! నామకుల కనామకునితోఁ బనియేమి? మీరభివృద్ధికి వచ్చుట యాతనికులమున కనర్థదాయకమఁట! మీశోభ యతనికి రోగమఁట! వేయేల మీ రెంతవైభవముతో విఱ్ఱవీగెదరో, అతఁ డంత కండ్లకుఁ గంపగొట్టుకొనునఁట! మీరు మనఃపూర్వకముగ శత్రుత్వముఁదీర్చుకొనఁగోరితిరేని విద్యాసంపదఁ బూర్వరీతి నభివృద్ధిసేయుఁడు. ఓర్వలేక కుళ్లికుళ్లి యతఁ డంతటితో నశించును, సత్యముగ నామాట నమ్ముఁడు! సంశయింపకుఁడు!! ధీరస్వాంతులుకండు!!!

## ప్రధానపోషకులు.

1 శ్రీ శ్రీ జగద్గురు విరూపాక్షస్వాములవారు.

2 శ్రీ రాజా కోటగిరి వెంకటకృష్ణారావు బహాదరు
జమీందారుగారు గంపలగూడెం

3 శ్రీ శ్రీ జగద్గురు పుష్పగిరిస్వాములవారు.

## పోషకులు.

1 శ్రీ రాజా నారయప్పారావు సింహాద్ర్యప్పారావు బహాదరు
జమీందారులు, నూజివీడు.

2 అల్లాడి లక్ష్మణరావుగారు కరణము జంగపల్లి

3 రామసింగుగారు నెల్లుట్ల పాపురవు సంస్థానము మానేజరు నెల్లుట్ల

4 రంగావఝ్ఝుల హనుమయ్యగారు జిల్లాకోర్టువకీలు గుంటూరు

5 తాడేపల్లి లక్ష్మీనరసింహారావుగారు మక్తాదారు చోల్లేరు

6 బీరకాయల రామారావు దేశముఖుగారు రాయగిరి

## సహాయులు.

1 అన్నమురాజు సుబ్బారావుగారు నందూరు.

2 నందూరు నరసింహారావుగారు, కరణం, నందూరు.

3 నైషధము సీతాకాంతముగారు మోరంపూడి.

4 మెదకు శేషారావు దేశముఖుగారు, నల్లబల్లి.

5 పరాంకుశరావు దేశముఖుగారు, యీడారం.

6 కుప్పా శంకరశాస్త్రిగారు, చివలూరు.

7 గంభీరరావు దేశాయిగారు, లింగన్నపేట.

8 నారసింహారెడ్డి దేశాయిగారు, కాసరబాద.

9 కొండపల్లి అనంతరామయ్యగారు, వకీలు, జొనగాం.

10 పిరాట్ల సీతాకాంతముగారు, చింతపల్లి.

11 కాకుమాను హనుమయ్యగారు, నర్సారావుపేట.

12 తంగెడ నరసింహారావుగారు, కరణం, మోర్జంపాడు.

13 వెలుగూరి పిచ్చయ్యగారు, కొదమగుండ్ల.

14 తుమురుగోటి నరసింహారావుగారు, తిరుమలగిరి.

15 గొల్లపూడి వేంకటసుబ్బారావుగారు, వాల్కాట్టుబ్రదర్సు, ఏజంటు.

16 దెందుకూరి బ్రహ్మందీక్షితులుగారు గుంటూరు.